E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ | డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు
సంప్రదించండి. 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 107 (కాంప్లిమెంటరీ కాపీ) 22-2 - 2024 పేజీలు : 14

Digital Edition

## ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ ఏదైనా చేస్తుంది

**ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్**



చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు నేపథ్యంలో బీజేపీపై ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

- రైతుల చలో ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం
- చర్చలకు సిద్ధం అన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా

# మేడారం జాతర అద్భుతం





**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ**

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క- సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.




## వారం రోజుల్లో రూ.500లకే గ్యాస్ సిలిండర్

## కిషన్‌రెడ్డికి కోమటిరెడ్డి సవాల్

- ప్రభుత్వాన్ని పడగొడతారా
- టచ్ చేసి చూడండి తెలుస్తుంది
- భువనగిరికి 200 కోట్లు ఇవ్వలేని అసమర్థుడు
- గడ్కరీని కలసి ఆర్ఆర్ఆర్‌కు నిధులు అడిగాం
- రాష్ట్రం కోసం ప్రధాని మోడీని కూడా కలుస్తాం

# వందేండ్ల భవిష్యత్ కు ప్రణాళికలు






తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ అంతా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ఇందుకోసమే కేంద్ర మంత్రులతో భేటీ అయినట్టు చెప్పారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలను కూడా కల్పిస్తుందని అన్నారు.

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నోటీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి21ప్రజాసాక్షి**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరుకావాలంటూ ఆ నోటీసుల్లో సీబీఐ పేర్కొంది.గతంలోని కవిత నుంచి వాంగ్మూలం రికార్డు చేయగా.. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేతలు పలువురు ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తున్నారు.






## ఆరు గ్యారెంటీలపై అడుగు వేయండి

- లేకుంటే బిఆర్ఎస్‌కు పట్టిన గతే పడుతుంది
- వెయ్యి ఊడల మర్రిని నిర్లక్ష్యం చేసిన కెసిఆర్
- బిజెపి గెలిస్తేనే రాష్ట్రానికి మోక్షం
- బిజెపి విజయ సంకల్ప యాత్రలో బండి సంజయ్

## గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను త్వరలో ప్రారంభిస్తాం



- త్వరలో ఫ్రీ కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్
- ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తాం
- ధరణి పోర్టల్ స్థానంలో త్వరలోనే కొత్త పోర్టల్
- ప్రభుత్వ భూములను కాజేసిన వారిపై కఠిన చర్యలు
- మంత్రి శ్రీధర్ బాబు కీలక విషయాలు వెల్లడి

## మహాలక్ష్మి కింద 2500 ఎప్పుడు ఇస్తారు

- ఆరుగ్యారెంటీలపై స్పష్టత ఇవ్వండి
- నిధులు ఎలా సమకూరుస్తారో ప్రజలకు చెప్పండి
- ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీతో జీవితాలు మారవు
- బిఆర్ఎస్ ఓడినా పెద్దగా నష్టం లేదు
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్



మొదటిపేజీ తరువాయి

# మేడారం జాతరు అద్భుతం

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క-సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, తెలంగాణలో అతి పెద్ద మహా కుంభమేళగా భావించే మేడారం మహాజాతర రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. ఈ ఏడాది బుధవారంఈ మహాజాతర మొదలైంది. జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ఇప్పటికే భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇంకా పెద్ద ఎత్తున భక్తులు వస్తూనే ఉన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం తరలి వస్తున్నారు. సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ ఇవాళ మొదలైంది. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పూజలు నిర్వహిస్తారు. ఆదివాసీ పూజారులు, మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఏఎస్పీలు కలిసి కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెల వద్దకు తీసుకొస్తారు.

# హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన ఎం జె ఆర్

ఉర్కొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన మాదుగుల చిన్న హుస్సేన్ కి సిర్సవాడ లో బైక్ యాక్సిడెంట్ జరిగింది. ఈ విషయం రచాలపల్లి ఎంపీటీసీ లావణ్య అమరేష్ రెడ్డి ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %a% నాగర్ కర్నూల్ కబడ్డీ మరియు కరాటి అసోసియేషన్ ఛైర్మెన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మాదుగుల చిన్న హుస్సేన్ కి 5,000 రూపాయలను ఊర్కొండ మండల ఎంపీపీ రాధాజంగయ్య రచాలపల్లి ఎంపీటీసి లావణ్య అమరేష్ రెడ్డి, రచాలపల్లి మాజీ ఉప సర్పంచ్ పరశురాములు,బంటి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



# పరిశ్రమ లో కార్మికుడికి ప్రమాదం పట్టించుకోని యాజమాన్యం

## - కార్మికుడికి అండగా కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం.బొల్లారం పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేట్ పరిశ్రమ లో గత జులై నుండి బీహార్ రాష్ట్రానికి చెందిన జై ప్రకాష్ లాల్ హెల్పర్ గా పనిచేస్తున్నాడు గత డిసెంబర్ 7వ తేదీన పరిశ్రమలో ప్రమాదానికి గురయ్యాడు. యాజమాన్యం పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కార్మికుని కుటుంబానికి అండగా నిలిచాడు బుధవారం కార్మికుని తీసుకొని పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు పరిశ్రమ యాజమాన్యం కార్మికుడికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో వెనుతిరిగారు.ఆనంద్ కృష్ణారెడ్డి కార్మికుడికి తన సొంత నిధుల నుండి 9వేల రూపాయలు కార్మికుడికి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బొల్లారంలో పొట్ట చేతులు పట్టుకొని ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్నారని వారికి ఏదైనా ప్రమాదం జరిగినా యాజమాన్యం పట్టించుకోకపోయినా చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.



మొదటిపేజీ తరువాయి

# వందేండ్ల భవిష్యత్ కు ప్రణాళికలు

తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను ...లో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం ...న్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ...ంగాణను ప్రపంచంతో పోటీ పడేలా ...దిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ ...తా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ...కోసమే కేంద్ర మంత్రులతో భేటీ ...నట్టు చెప్పారు. రాష్ట్రంలో ...బడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి ...లో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ...టుకు అవసరమయ్యే సౌకర్యాలను ...ా కల్పిస్తుందని అన్నారు. కొత్త ...త్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని ...లుగా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఏ స్థాయిలో ఉన్నవారైనా తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవచ్చని అన్నారు. వారి ఆలోచనలను కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అపారమైన అనుభవం ఉన్న పారిశ్రామిక వేత్తలు తమ అనుభవాన్ని రంగరించి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2050 నాటికి మాస్టర్ ప్లాన్ ఫర్ తెలంగాణ తయారు చేస్తున్నామని, రాష్ట్రం మొత్తం సింగిల్ యూనిట్ గా ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పాలు అక్కడ అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు ఇలా మౌలిక వసతులన్నీ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిఫరెంట్ ఇన్వెస్టర్లను క్లస్టర్లుగా విడగొట్టనున్నామని సీఎం చెప్పారు. జహీరాబాద్‌లో నిమ్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిదని, త్వరలో ఏర్పాటు చేయబోతున్నమని సీఎం చెప్పారు. ఇంజినీరింగ్ చదివిన వాళ్లు కూడా 15 వేలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, స్కిల్ విషయంలో ఎక్కడో గ్యాప్ ఉందని తాను భావిస్తున్నానని, దానిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు. తాము ప్రారంభించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఇందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.. లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడీపీఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) గురించి గతంలో మాట్లాడితే అవన్నీ అవసరమా అన్నారని.. ఇప్పుడు అదే హైదరాబాద్, తెలంగాణకు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు.

# నా కల అదిలాబాద్ పార్లమెంట్ అభివృద్ధి

## - నా లక్ష్యం నెరవేర్చేది కాంగ్రెస్ నేతలే.

## - ఆత్రం సుగుణక్క

నా కల నెరవేరాలంటే అదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో గల అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమేనని, నా లక్ష్యాన్ని నెరవేర్చాలంటే కాంగ్రెస్ నేతలు అంతా సహకరించాలని ఆత్రం సుగుణ కోరారు.బుధవారం అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మండలాల పర్యటనలో భాగంగా మధ్యాహ్నం జైనాథ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ బరిలో ఉన్నాననివెల్లడించారు. తనకు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ వచ్చి తనని పార్లమెంట్ సభ్యురాలిగా గెలిపిస్తే అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోఅభివృద్ధి చేస్తానని అన్నారు. తనకు ఈ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని వాటన్నింటినీ తీర్చినట్లయితే ఈ నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిముందుకు వెళుతుందన్నారు ఈ కార్యక్రమంలో జైనాథ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులుతదితరులు పాల్గొన్నారు..




మొదటిపేజీ తరువాయి

# మహాలక్ష్మి కింద 2500 ఎప్పుడు ఇస్తారు

ఆరుగ్యారెంటీలను ఎలా అమలు ...రో..వాటికి నిధులు ఎలా ...కూరుస్తారో చెప్పాలని కేంద్రమంత్రి, ... అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ ...రు. గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ... ప్రణాళిక లేదన్నారు. ఈసందర్భంగా ...ంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ...గ్రెస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ...లో ఉచిత ప్రయాణం ద్వారా ప్రజల ...ాల్లో వెలుగులు రావని చెప్పారు. ఆరు ...ంటీలు ఎప్పటి నుంచి అమలులోకి ...కొస్తారని ప్రశ్నించారు. మహాలక్ష్మి ...ం కింద మహిళలకు రూ. 2500 ...టి నుంచి ఇస్తారన్నారు. ఆరు ...ంటీలు అయ్యేది కాదు.. పోయేది ...ని ప్రభుత్వం చేతులెత్తేసిందని ...పించారు. ఆరు గ్యారెంటీలు ఎలా ...లు చేస్తారో ప్రజలకు చెప్పారా?.. ఆరు ...ంటీలను ఎప్పటి నుంచి.. ఏరకంగా ...లు చేస్తారో చెప్పాలని డిమాండ్ ...రు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ...ఎస్, కాంగ్రెస్ ఆరోపణలు, ...్యరోపణలు చేస్తోందని మండిపడ్డారు. ...కలకు ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ...గ్రెస్ ఛార్జిషీట్ ప్రకటించింది. ఛార్జిషీట్ల ...రంగా కేసులు ఎందుకు నమోదు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఛార్జిషీట్ నిజమైతే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు ఎందులు లేవని ఆయన అడిగారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటే.. రెండు కుటుంబ పార్టీలేనని కిషన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తో పోటీ పడాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో పోటీకి ఎలాంటి అజెండా లేదని చెప్పారు. బిఆర్ఎస్ ఒక్క సీటు రాకున్నా జనానికి వచ్చే నష్టం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ లో అన్ని ఎంపి సీట్లు గెలుస్తున్నామని ఆయన వెల్లడిచారు. కర్నాటకలో 25 సీట్లు బిజెపి గెలవబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 3-4 సీట్లు గెలిచినా రాష్ట్రానికి ప్రయోజనం ఉండదని చెప్పారు. మోడీని మరోసారి ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని కిషన్ రెడ్డి జోస్య చెప్పారు. తెలంగాణలో అత్యధిక సీట్లు బిజెపి గెలవకుండా ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. అలవికాని హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. సోనియా కుటుంబానికి సేవ తప్ప.. హామీల అమలుపై కాంగ్రెస్ కు దృష్టి లేదని చెప్పారు. హమీలు నెరవేర్చడానికి ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు.. దేశానికి సంబంధించిన ఎన్నికలని అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. 2013లో తెలంగాణ సాధన కోసం ఇక్కడ నుంచే ప్రారంభించిన పోరు యాత్ర తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణలో కూడా మార్పు రావడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే.. ఇప్పుడు రాహుల్ గాంధీ తెలంగాణను దోచుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి వాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్

ప్రభుత్వం రాహుల్ గాంధీకి ట్యాక్స్ కడుతుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదలకు 4 కోట్ల ఇండ్లు కట్టించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి, కుంభకోణాలే ఉంటాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్? రెడ్డి విమర్శించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నరేంద్ర మోదీ దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో మోదీ ప్రభుత్వం అణచివేసిందన్నారు. పేద ప్రజల కష్టాల తీర్చడానికి నరేంద్ర మోదీ పని చేస్తున్నారని చెప్పారు. దేశంలో కరెంటు కోతలు, ఎరువుల కొరతలు లేవని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి కరెంటు బిల్లులు కట్టొద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అతీగతీ లేదని విమర్శించారు. తాను రాగానే రైతులకు రుణమాఫీ, ఎకరానికి రూ.15,000, మహిళలకు రూ.2500 ఇస్తా అని చెప్పారు. మహాలక్ష్మీ లేదు.. మహారాజు లేదు.. వాళ్లు మాత్రం కుర్చీలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ, అవినీతి, ప్రజలను మోసం చేసే పార్టీలని ఆరోపించారు.

## అజయ్ అగర్వాల్ ని సత్కరించిన ఆదిత్య సిప్స్ గ్రూప్ వ్యవస్థాపకుడు, మాస్టర్ బిజినెస్స్ నెట్వర్క్ డైరెక్టర్ శ్రీ ఆదిత్య కుమార్

ప్రజా గొంతుక దిల్సుకనగర్:



మొన్న శ్రీ అజయ్ అగర్వాల్ ను, వారి స్వాగృహమందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.సిప్స్ కన్స్ట్రక్షన్ కి అన్ని రకాలుగా మద్దతు తెలపాలని కోరారు.శ్రీ అజయ్ అగర్వాల్ గారు కేవలం ఒక బ్యాంకర్స్ యే కాదు, ఆయన నేషనల్ ఛాంబర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ కి ప్రెసిడెంట్ గా సేవలు అందించి, ఎందరికో మార్గం చూపించిన గొప్ప వ్యక్తి.ఇలాంటి గొప్ప గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారిని కలవడం, వారి సహకారాలు అందుకోవడం చాలా ఆనందం గా ఉంది అని శ్రీ ఆదిత్య కుమార్ గారు తెలిపారు.

## రంగ రంగ వైభవంగా శ్రీ ఉమామహేశ్వర కళ్యాణోత్సవం

ప్రజా గొంతుక గద్వాల టౌన్...

గద్వాల పట్టణంలోని కుంట వీధి రాయచూరు మఠం శ్రీకంఠేశ్వర శివాలయం లో బుధవారం శ్రీ ఉమామహేశ్వర కళ్యాణోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా దేవాలయంలో ఉదయం నవగ్రహ పూజ, రుద్ర హోమం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల 45వ కళ్యాణోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి ఈ వేదికను అందంగా అలంకరించారు. ఈ వేదికపై శ్రీ ఉమా మహేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి వాటిని సాంప్రదాయబద్ధంగా, సుందరంగా అలంకరించారు . మంగళ వాయిద్యాలు, వేద పండితులు చెన్న మల్లయ్య స్వామి, వీరభద్ర శాస్త్రి ల మంత్ర ఉచ్చరణలతో ఉదయం 10 -45 గంటల నుంచి 11 -03గంటల వరకు పునర్వసు నక్షత్ర యుక్త మేష లగ్న శుభపుష్కరాంశం మందు శ్రీ ఉమామహేశ్వర కళ్యాణోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు శ్రీ ఉమామహేశ్వరు ల నామ స్మరణతో భక్తిశ్రద్ధలతో కనులారా ఈ కళ్యాణ మహోత్సవం తిలకించారు. అనంతరం శ్రీ ఉమామహేశ్వరులకు పలువురు భక్తులు జంటగా పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లకు ఒడి బియ్యాన్ని పెట్టారు. వివాహ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు మఠం చంద్రశేఖరయ్య, మఠం ఎర్రిస్వామిల ఆధ్వర్యంలో జరిగాయి.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 21 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎట్టి పరిస్థితుల్లో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఆయన అన్నారు.ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన అన్నారు. గత పాలకులు ప్రజలను విస్మరించినందునే. ఇంటికి పంపించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక

ప్రజా గొంతుక /కేసముద్రం/ ఫిబ్రవరి/ 22

కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో లిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ గ కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ , చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేద నిరుపేద మహిళలకు %ఛ% ప్రజలకు అండగా ఉంటుందన్నారు..

ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, ఎంపీటీసీ బలు నయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, చిట్లా సంపత్,బదవత్ సుమన్, ఎండీ నవాజ్, ఎండీ ఆయుబ్ ఖాన్,కమాల్, తౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్,కనుకుల రాంబాబు,ఎలేందర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి,నుకాల వెంకన్న, నేరేటి కొమరయ్య, శ్రీనివాస్,కార్యకర్తలు, మండల నాయకులు,జిల్లా



నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో రైతు క్లబ్ చైర్మన్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

చర్ల మండలం లోని మొగల్లపల్లి - చింతకుంట గ్రామానికి చెందిన మచ్చ నర్సింహారావు (43), %దీజ% వాడ బలిజ, రోజు వారి కూలీ కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా డయాలసిస్ చేస్తూన్న పరిస్థితి, ప్రతీరోజూ మందులు వాడాల్సి రావడం, మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులు తిరగడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.ఈ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మీకోసం మేమున్నాం టీం ద్వారా ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన 10,000 /- రూపాయలను మేమున్నాం కార్యాలయంలో, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్, అక్కినేని నెహ్రూ, కవ్వాల రాము, దొడ్డ ప్రభుదాస్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించం

- కొత్తగూడెం శాసనసకాలంలోసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు
- రామవరంలో రోడ్డు నిర్మాణపనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 21 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం ) పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని కొత్తగూడెం శానసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో రామవరం ఏరియా 7, 10 వార్డుల్లో కోటి రూపాయల డిఎంఎఫ్ నిధులతో నిర్మించనున్న ప్రధాన రహదారుల నిర్మాణం పనులకు బుధవారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో కూనంనేని మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న నిర్మాణపనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నిర్మాణపనులపై ద్రుష్టి సారించి లోపాలుంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ సాహితి, బీపదో వార్డు



వార్డు కౌన్సిల మునిగడప పద్మ, ఏడో వార్డు కౌన్సిలర్ పులి గీత, 8, 11వ వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, స్థానికులు మునిగడప వెంకటేశ్వర్లు, వంగ వెంకట్, పెయ్యల రంగారావు, ఎస్ కె ఫహీమ్, ఖయూమ్, గోపాల్, జి శ్రీనివాస్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాల రాముని దర్శించుకున్న వి హెచ్ పి నాయకులు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..........

.. విశ్వహిందూ పరిషత్తు పిలుపు మేరకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర గద్వాల సంచాలకులు, విశ్వహిందూ పరిషత్తు నాయకుడు ఫణి మోహనరావు తనతోపాటు మరో 13 మంది మొత్తం 14 మందితో అయోధ్యకు బాల రాముని దర్శనం కోసం బయలుదేరారు. ఆదివారం నాడు గద్వాల నుంచి 14 మంది సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకొని అక్కడి నుండి అయోధ్యకు ట్రైన్ లో బయలుదేరారు. మంగళవారం నాడు ఉదయం ఐదు గంటల ప్రాంతంలో అయోధ్యకు చేరుకున్నారు. తీర్థ క్షేత్ర ప్రదేశంలో విడిది ఏర్పాటు చేశారు. వారు బాల రాముని దర్శనం తో పాటు హనుమాన్ గడి దర్శనం కూడా చేసుకున్నట్లు ఫణి మోహన్ రావు తెలిపారు. అయోధ్య పరిసర ప్రాంతాల్లోని ప్రదేశాలన్నీ సందర్శించి ఇక్కడి నుండి కాశీకి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. కాశీ దర్శనం అనంతరం తిరిగి అయోధ్యకు చేరుకొని అక్కడి నుంచి నేరుగా శుక్రవారం నాడు గద్వాల చేరుకుంటామని ఆయన తెలియజేశారు.



## 56వ తెలంగాణ రాష్ట్ర కోకో సీనియర్ చాంపియన్షిప్లో వరంగల్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం భువనగిరిలో జరిగిన

56వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్స్ కోకో ఛాంపియన్షిప్ లో వరంగల్ పురుషుల జట్టు తృతీయ స్థానం సాధించిన సందర్భంగా

గీసుకొండ హైస్కూల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి కోకో కోచింగ్ క్యాంపు నిర్వహకులు మరియు క్యాంప్ ఇన్చార్జ్ నెక్కొండ మండలం సూరుపల్లి హైస్కూల్లో పనిచేస్తున్న ,కోట రాంబాబు , ఉమ్మడి వరంగల్ జిల్లా కోకో కోచింగ్ క్యాంపుకు స్పాన్సర్షిప్ ఇచ్చిన అల్లం బాల కిషోర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా అల్లం బాల కిషోర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు చక్కటి కోచింగ్ ఇచ్చిన కోచ్ లకు మరియు గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణగంటి రామ్మూర్తి , మరియు జి శ్రీనివాస్ , పసుల శివన్నారాయణ , అల్లం మర్రెడ్డి , కొమ్మ శ్రీకాంత్ , మాదాసి రాంబాబు , మరియు కందికొండ రాజకుమార్ , పాల్గొన్నారు

## మిల్లర్లు 2022-23 యాసంగి (రబి) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులు అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ తో కలిసి యాసంగి లక్ష్యంపై కలెక్టర్ సి.హెచ్ శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 -23 యాసంగి సీజన్లో 1,43,351.360 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుమతి అయిందని,ఇప్పటి వరకు 60 శాతం బియ్యం ధాన్యం దిగుమతి ఐనది,మిగిలిన 41,097 మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం వెంటనే పూర్తి చేయాలని మిల్లరను ఉద్దేశించి ఆదేశించారు.జిల్లాలో, బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం.రోజా రాణి,సివిల్ సప్లై డిఎం ప్రసాద్,డి.టి శ్రీనివాసు, దేవా,మిల్లు అధ్యకులు బెల్దె వెంకన్న,పజ్జూరి జయహరి,పి.దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3 న ఖమ్మం లో జరిగే సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ ప్రజాపంథా బహిరంగ సభ పోస్టర్ల అవిష్కరణ




ప్రజా గొంతుక ఫిబ్రవరి 21 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి గద్దం వెంకటేష్

ములకలపల్లి మండలంలో ముకామమిడి పంచాయితీ సాయిరంపురం గ్రామంలో గ్రమ కమిటి ఆధ్వర్యంలో మార్చి 3 న ఖమ్మం లో జరిగే సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ ప్రజాపంథా బహిరంగ సభ పోస్టర్ల అవిష్కరిచడం జరిగింది.ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి కాకా బాబురావు మాట్లాడుతు.భారత దేశంలో సమసమాజ స్థాపన కోసం పనిచేస్తున్న సిపిఐ ఎంఎల్-ప్రజాపంథా,పిసిసి సిపిఐ ఎంఎల్,సిపిఐ ఎంఎల్ రివల్యూషన్ ఇన్సివేటివ్.ముడు విప్లవ పార్టీల విలీనం సందర్భంగా ఖమ్మంలో మార్చినెల 3 వ తేదీన జరిగే బహిరంగ సభ ను భరి ఎతున్న పార్టీ శ్రేణులు మరియు పార్టీ ప్రజలు కదిలిరవలని ప్రజలకు పిలుపునిచ్చారు.నాలుగు,అయిదు తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభ లను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్ల లను గ్రామాల్లో అవిష్కరణ చేయడం జరిగిందని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో పైదా కోటేశ్వరరావు మెచ్చ వెంకన్న కుంజా వీరాస్వామి సున్న వీరాస్వామి వుకే రమేష్ వుకె వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన రికార్డు సాధించిన గురు దేవ్ విద్యార్థులు'

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా గురుదేవ్ విద్యాలయం చర్ల యందు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన తెలుగుభాష శతక పద్యార్చన ఘనంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమం బొల్లారగుడెం ఉన్నత పాఠశాల తెలుగు భాషా ఉపాధ్యాయులు మామిడి రమేష్ మార్గ దర్శకత్వము లో , ప్రధానోపాధ్యాయులు హెచ్.గిరి వెంకట ప్రసాద్ మరియు అకడమిక్ -కో - ఆర్డినేటర్ ఎమ్. వి. సుబ్రమణ్యం ప్రోత్సాహం తో, తెలుగు ఉపాధ్యాయులు శ్రీమతి ఎస్. విశాల,శ్రీమతి ఎం.విజయ రాణి, శ్రీమతి ఏ. హేమలత, కుమారి పి.సంధ్య మరియు కె. నాగేంద్ర ప్రసాద్ పర్యవేక్షణ లో 2వ తరగతి నుండి 9వ తరగతి వరకు 110 మంది విద్యార్థులు 101 పద్యాలను కేవలం 16 నిమిషాల వ్యవధిలో పద్యార్చన చేసి అత్యద్భుతమైన ప్రదర్శన చేశారు. దీనికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఛైర్మన్ చింతపట్ల వెంకటాచారి మరియు గుజ్జారి శ్రీధర్ ప్రత్యేక శ్రద్ధ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నుండి వచ్చిన పర్యవేక్షకులు శ్రీమతి వడుగు నాగ పద్మిని విద్యార్థులను ప్రశంసిస్తూ గురు దేవ్ విద్యార్థులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందినట్లు గా ప్రకటించారు. గుంపుల యశ్వంత్, దంగేటి సురేంద్ర మాట్లాడుతూ గురు దేవ్ పాఠశాల లో తెలుగు భాష శతకాన్ని ఇంత అర్థవంతం గా పాడిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. చర్ల మండలం ఎం.ఈ. ఓ ఝుంకీ లాల్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి వెంకట ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.





## రాహుల్ ను కలిసిన ఎన్నారై చింత ప్రవీణ్



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి:

వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న అమెరికన్ ఎన్నారై

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని రాయబరేలీలో భారత్ జోడో న్యాయ యాత్ర 38వ రోజు అమెరికన్ ఎన్నారై చింత ప్రవీణ్ మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి యాత్రకు సంఘీభావం తెలిపారు. 'నేను ద్వేషం యొక్క మార్కెట్‌లో ప్రేమ దుకాణాన్ని తెరుస్తున్నాను', హక్కుల కోసం పోరాటం చెయ్ అని ప్రవీణ్ ను ఈ సందర్భంగా రాహుల్ ప్రోత్సహించారు. అమెరికా, యూకే, కెనడా, జర్మనీ, సింగపూర్ నుంచి వచ్చిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులు రాహుల్ ను కలిశారు.

ఈ యాత్రలో మాజీ ఎంపీ మధుయాష్కీ, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా శాఖ అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియన్, ఏఐసీసీ కార్యదర్శి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఇంచార్జి డా. ఆరతి క్రిష్ణ తదితరులను ప్రవీణ్ కలిశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ (ఎస్సీ) లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ టికెట్ కోసం ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నేత చింత ప్రవీణ్ దరఖాస్తు చేసుకున్నారు.

## ఉచిత అన్నప్రసాద వితరణ




ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఫిబ్రవరి 21

మంథని పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమాన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని మేడారం వెళ్లే భక్తులకు సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపిపి కొండా శంకర్ మంథని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐల ప్రసాద్ గోటికరి కిషన్ జి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

## విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేద్దాం



-బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి.

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విజయ సంకల్పయాత్ర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 25( ఆదివారం) ఉదయం 8 గంటలకు మన జిల్లాలో బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ యాత్ర ఎర్రబల్లి చౌరస్తా లో రోడ్ షో , ఉండవెల్లి లో రోడ్ షో , అలంపూర్ జోగులాంబ అమ్మవారు దర్శనం అనంతరం వీధి సమావేశం ఉంటుందన్నారు. అలంపూర్ నుంచి అలంపూర్ ఎక్స్ రోడ్డు మీదుగా శాంతినగర్ లో బహిరంగ సభ , అయిజ పాత బస్టాండు లో రోడ్ షో, మల్దకల్ రోడ్ షో, గద్వాల్ పాత బస్టాండ్ సమీపంలో బహిరంగ సభ ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్స్ రామాంజనేయులు, మెడికల్ తిరుమల్ రెడ్డి, జిల్లా కోశాధికారి త్యాగరాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాసు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల పట్టణ అధ్యక్షులు బండల వెంకట రాములు, మల్దకల్ మండల అధ్యక్షులు పాలయి రాముడు, అయిజ పట్టణం అధ్యక్షులు నరసింహయ్య శెట్టి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆసిఫ్, గట్టు మధుసూదన్ రావు, అనీల్, వీరేష్ రెడ్డి బాలేశ్వర్ రెడ్డి, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## లోపాలు ఉన్న ఈవీఎం యంత్రాలను హైదరాబాద్ కు తరలింపు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొదటి స్థాయి తనిఖీ లో లోపాలు ఉన్న ఈవియం యంత్రాలను ఈ.సి.ఐ.ఎల్ హైదరాబాద్ కు తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం. సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా పి జె పి సముదాయంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఓపన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి స్థాయి తనిఖీ లో లోపాలు ఉన్న 34 బ్యాలట్ యూనిట్లు, 02 కంట్రోల్ యూనిట్లు, 05 వివి ప్యాట్లు తోపాటు తెలంగాణ శాసనసభ ఎన్నికలు -2023 లో నాన్ ఫంక్షనల్ (బి-కేటగిరి ) 18 వి.వి.ప్యాట్స్ యంత్రాలను ఈ.సి.ఐ.ఎల్ హైదరాబాద్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి సెక్షన్ సూపరిండెంట్ నరేష్ , తహసిల్దార్ వెంకటేశ్వర్లు , ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండాఎంపీపీ కొండ శంకర్



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఫిబ్రవరి 21

మంథని మండలం ఏక్లాస్ పుర్ గ్రామంలో బుదవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరీ చేయించిన మెటల్ రోడ్డు గొర్రె శ్రీనివాస్ ఇంటినుండి మెడవాగు దారి 20 లక్షలు,సుమారుగా 600 మీటర్లు , మొతుకురి సత్తయ్య ఇంటి నుండి బండి లింగయ్య ఫీల్డ్ వరకు 20 లక్షలు 600 మీటర్లు మెటల్ రోడ్డు నిర్మాణ పనులు ఎంపీపీ కొండా శంకర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా అని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలు మంత్రి శ్రీధర్ బాబు కృషి వల్ల అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ పిఎసి సి చైర్మన్ కొత్త శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఏఎన్టియుసి జాతీయ కార్యదర్శి పేరవేన లింగయ్య యాదవ్ మంథని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని సత్యం గ్రామ ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ చెన్నవేన సదానందం యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారపు నితీష్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు బూడిద రమేష్ యాదవ సంఘం అధ్యక్షులు దండిగా సమ్మయ్య సీనియర్ కాంగ్రెస్ మంథని శ్రీనివాస్ భద్రపు శ్రీనివాస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరెల్ల కిరణ్ గౌడ్ గ్రామ సీనియర్ నాయకులు కటేకొల్ల కొమురయ్య యాదవ్ కందుల శ్రీనివాస్ రెడ్డి ఎడ్ల లింగయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు జంజెర్ల రాకేష్ రాజేష్ పంచిక హర్షవర్ధన్ గంధం రాజు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన ఎస్సై బి.మహేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ఎస్ నాయకులు



పెద్దవంగర ఫిబ్రవరి 21(ప్రజా గొంతుక )బదిలీ పై

పెద్ద వంగర మండల పిఎస్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ బి.మహేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,వారి వెంట బొమ్మెర బోయిన రాజు వైస్ ఎంపీపీ బానోత్ రవీందర్,ఎంపీటీసీ బానోత్ సోమన్న,బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ఎర్ర వెంకన్న,బిఆర్ఎస్ నాయకులు ఈరంటి శ్రీనివాస్ రైతు కోఆర్డినేటర్ శ్రీరాం పురుషోత్తం,మాజీ ఉపసర్పంచ్,మహమ్మద్ ముజీబ్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు,జాటోత్ పూల్ సింగ్,జాటోత్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాచలం మండలంలో గిరిజన సంక్షేమ హాల్ నందు సేవాలాల్ మహారాజ్ 285 జయంతి కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం. వెంకటరావు,ఐటీడీఏ పీవో ప్రతిక్ జై న్,ఐటీడీఏ ఏ పీ ఓ సేవాలాల్ డివిజన్ అధ్యక్షులు హరిచంద్ర నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, నాయకులు అకోజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య కు బయలు దేరిన తడ్కల్ మండల శ్రీ రాముని భక్తులు



ప్రజా గొంతుక న్యూస్

నారాయణఖేడ్ నియోజకవర్గం తడ్కల్ మండల గ్రామానికి చెందిన శ్రీ రామ భక్తులు శ్రీ అయోధ్య నగరి శ్రీరాములవారి దర్శనము కొరకు తడ్కల్ గ్రామం నుండి అయోధ్య శ్రీ రాముని దర్శించుకోవడానికి బయలుదేరిన భక్తులు తడ్కల్ రామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జై శ్రీ రామ్ జై జై శ్రీ రామ్ అంటు శ్రీ రాముని నామ స్మరణతో తడ్కల్ గ్రామం శ్రీ రాముని నామంతో మారు మ్రోగింది అనంతరం రామ మందిరం నుండి చౌరస్తా వరకు ర్యాలీ గా బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్య రామ మందిర దర్శనానికి బయలు దేరి వెళ్ళినారు ఈ కార్యక్రమం లో ఉదయ పాటిల్, రమేష్ గౌడ్, గోపాల్ రెడ్డి,పందరి, గుర్రపు మానిక్, కమ్మరి రమేష్, కిరణ్ సెట్, సంతోష్ తదితరులు అయోధ్యకు బయలు దేరినారు.

# భైరంపల్లిలో కన్నుల పండుగగా మహా పడిపూజ..

### జ్యోతిర్ముడి కట్టుకొని పాదయాత్ర బయలేల్లిన శివ స్వాములు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కొందుర్గు మండల పరిధిలోని భైరంపల్లి గ్రామంలో జ్యోతిర్లింగ మహా పడిపూజ, జ్యోతిర్ముడి కార్యక్రమాన్ని శివ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురు స్వామి కమ్మరి భూపాల చారి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... పనెండు మెట్ల పూజ నిర్వహించి భజనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివ స్వాములు పడిపూజలో పాల్గొని శివనామస్మరణాన్ని జపించారు. పడిపూజ సందర్భంగా భక్తి గీతాలు, భజనలు నిర్వహించారు.అజ్ఞాన్ని వీడి జ్ఞానం లోకి ప్రవేశించడమే శివదీక్ష అని ఉపదేశాలు ఇచ్చారు.ప్రజలు చెడు మార్గంలో ప్రయాణించేటప్పుడు మంచి మార్గంలోకి అజ్ఞానం నుండి జ్ఞాన వంతులుగా మారడానికి , దుర్మార్గాన్ని వదిలి సన్మార్గాన్ని పొందడానికి ,శివ సాక్షాత్కారాన్ని



పొందడానికి ,శివానుగ్రహాన్ని పొందడానికి ఈ శివ దీక్ష మాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ధరిస్తారు. చెడు మార్గంలో ప్రయాణించే వాళ్ళు చెడు అలవాట్లు ఉన్న వాళు ళ్ళ మంచి మార్గంలో నడవడానికి, అజ్ఞానం నుండి జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి, జ్ఞానవంతులు సన్మార్గాన్ని పొందడానికి ఈ శివదీక్షను స్వీకరిస్తారని పేర్కొన్నారు. అత్యంత కఠిన నియమాలతో 41రోజుల పాటు దీక్ష



స్వాములందరూ ఒక్కపూట భోజనం,నేలపై పరుండుట,మూడుపూటలు చన్నీటి స్నానం ఆచరించాలని,అభిషేక ప్రియుడైన శివునికి గంగాజలం తో,పంచామృతాలతో అభిషేకాలు చేసి నిత్యం శివనామాన్ని జపించాలని భక్తులకు వివరించారు. అనంతరం జ్యోతిర్ముడి కట్టుకొని పాదయాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గురు స్వాములు స్వాములు ,యాదయ్య, నర్సింలు ,హనుమంత్ రెడ్డి, రామకృష్ణ, బుగ్గయ్య, బాలరాజ్,సత్యనారాయణ, శివ స్వాములు, చిన్నయ్య, రామయ్య, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్.................

జోగులాంబ గద్వాల్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , పుటాన్ పల్లి మాజీ సర్పంచ్ హర్షవర్ధన్ రెడ్డి లు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

గద్వాల నియోజకవర్గ పరిధిలోనిమార్లబీడు గ్రామంలో జరిగిన నడిపి నర్సింలు కుమారుడి పెళ్లికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త పాలెం గ్రామం లో జరిగిన వెంకట్రాములు కుమారుడి పెళ్లికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీవిత లక్ష్యాన్ని సాధించాలి- అవరోధాలను అధిగమించాలి



-ఎస్పీ రితిరాజ్.

ప్రజా గొంతుక గద్వాల టౌన్.................

గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ లో బుధవారం ప్రథమ సంవత్సరపు విద్యార్థులు ద్వితీయ సంవత్సరపు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రితిరాజ్, జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి యం.హృదయ రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీనీ అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రితిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి ,ఆ లక్ష్యాన్ని అధిగమించడానికి అడ్డంకులను అధిగమిస్తూ తమ లక్ష్యాన్ని చేరుకునే విధంగా అడుగులు వేయాలని అన్నారు. సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అందుకు తల్లిదండ్రులు మీకు ప్రధాన పాత్ర గా ప్రోత్సహిస్తారని చెప్పారు.అధ్యాపకులు సహాయంతో మీ జీవిత లక్ష్యాలు చేరుకోవాలని, తర్వాతే స్నేహితులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలకు చదివే ముఖ్యమని అదే మిమ్మల్ని తల ఎత్తుకొని జీవించేలా చేస్తుందని అన్నారు. విద్యార్థిని చక్కగా చదువుకొని ఉద్యోగాలు సాధించిన తర్వాత వివాహాలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న , బాలకృష్ణ, శిరీష బోరవెల్లి పవన్ కుమార్, శేఖర్, శేఖర్,కలీముల్లా,గీతా, అనూష , గోపి ఎస్. నరసింహులు ఎస్. వెంకటేష్, కృష్ణ పరమేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆదివాసీలకు అండగా పోలీస్ శాఖ భద్రాచలం ఏఎస్పి





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆదివాసీలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగానే ఉంటుందని భద్రాచలం ఏఎస్పి పరితోజ్ పంకజ్ పేర్కొన్నారు. బుదవారం మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామమైన కిష్టారంపాడును సందర్శించిన ఆయన గ్రామస్తులకు అవసరమైన దుప్పట్లు,నిత్యవసరాలు వంటసామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చర్ల సీఐ రాజువర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పోలీస్ శాఖ అన్ని వేళలా ఆదివాసీలకు అండగా ఉంటుందని ఆదివాసీ గ్రామాలలో విద్య,వైద్యంతో పాటు మౌలిక సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఆదివాసీలను సంఘవిద్రోహక శక్తులైన మావోయిస్టులు వారి స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొంటూ సంఘవిద్రోహశక్తులకు ఎవరూ సహకరించవద్దని సూచించారు.మావోయిస్టులకు ప్రత్యక్షంగా గానీ,పరోక్షంగా గానీ ఎవరైనా సహకరించినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలుటివిఆర్ సూరి,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు సమ్మిగౌడ్






ప్రజా గొంతుక /కేసముద్రం ఫిబ్రవరి/ 22

కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్, షార్నర్, ఎరేజర్ లతో కూడిన కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు. పాఠశాల ఆవరణలో ఇన్చార్జి ప్రిన్సిపల్ తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు 82, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 98 పరీక్ష సామాగ్రి కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, దేవాలయం లాంటి పాఠశాలలో భగవంతుడి స్వరూపం లాంటి ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని, కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో చదువుకున్న వారికి మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువుతో మంచి గుర్తింపును సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యఅతిథి మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు. 2011 సంవత్సరంలో బిచ్చ నాయక్ తండ ప్రభుత్వ పాఠశాలలో తేలు కుట్టడం వల్ల అమ్మాయి చనిపోయిన విషయానికి చలించి మళ్లీ అలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలని తన స్నేహితులతో కలిసి మండలంలోని 77 ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత పేరుతో శ్రమదానం చేశారని గుర్తు చేశారు. సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన చిలువేరు సమ్మయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వరం లాంటిదని, పాఠశాలలో వసతుల సౌకర్యం లేకున్నా విద్యార్థులు బాధపడవద్దని, స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సిపిఎం మండల కార్యదర్శి, కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు మోడెం వెంకటేశ్వర్లు అన్నారు. ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా, కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దామర కొండ ప్రవీణ్ కుమార్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల నరసయ్య, చిలువేరు సాయి గౌడ్, దద్వాయి సంఘం మండల అధ్యక్షుడు ఎర్రంశెట్టి అశోక్, కల్వల గౌడ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న, ఉపాధ్యాయ బృందం శాంతి కిరణ్, మస్లియోద్దీన్, పరుపాటి కిరణ్ రెడ్డి, నబీ, రామకృష్ణ, ఏఎన్ఎం పొన్నం కవిత, ఆశా కార్యకర్త పూజారి పద్మ, ఎదునూరి మహేందర్, కళాధర్, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి




రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న హిమాయత్ నగర్ జె పి ఎల్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎలాగైతే ఎగిరేసామో..అదే ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఢిల్లీ కోటపై కాంగ్రెస్ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్క కార్యకర్త ఈ రెండు మూడు నెలలు కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఫ్రీ బస్,రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ,మరియు వచ్చే నెల నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టను 500 కే గ్యాస్,ఫ్రీ కరెంట్ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.అక్కడ నరేంద్ర మోడీ ఇక్కడ కేసీఆర్ చేస్తున్న మోసాల పట్ల ప్రజలకి వివరించాలని కార్యకర్తలను కోరారు.ఎలాగైనా ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం పక్కా అని.. అది ఆపడం ఎవరి తరం కాదని అన్నారు.. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతా మహేందర్ రెడ్డి ,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ,జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామైన భీమ్ భరత్,టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ గారు,సమయ కమిటీ చైర్మన్ సింపుల్ సత్యనారాయణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ఏ బ్లాక్ అధ్యక్షుడు మల్లారెడ్డి,మధుసూదన్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్,%ఌాజూ% చైర్మన్ చంద్రారెడ్డి,ఐదు మండలాల అధ్యక్షులు వీరేందర్రెడ్డి,వెంకటయ్య,జనార్దన్ రెడ్డి,చంద్రశేఖర్,తమ్మిలి మాణయ్య ,వెంకట్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి పామేనా భార్గవ్ ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంటా రెడ్డి ,శ్రీరామ్ నగర్ ఎంపిటిసి రామ్ రెడ్డి,అందాపూర్ ఎంపిటిసి రవీందర్ రెడ్డి జిల్లా ఫిషర్మెన్ కమిటీ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్ ఫిషర్మెన్ కమిటీ మండల అధ్యక్షులు బిక్షపతి మరియు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలి

త్వరలోనే కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటిని నెరవేరుస్తాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:




రాజకీయాలకతీతంగా పనిచేసే నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ..గ్రామాల్లో ఉండే సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు గ్రామాల్లోని మిషన్ భగీరథ, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలను లేవనెత్తారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్నది వేసవి కాలం అని దాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటిని అందించడానికి కృషి చేయాలన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ మండలం కి మిషన్ భగీరథ పై తాను అధికారులతో సంప్రదించి పనులు పూర్తి చేయించామని చెప్పారు .రెండు మూడు రోజులుగా మున్సిపాలిటీలో మిషన్ భగీరథ నీరు వస్తుందని అన్నారు. పది రోజుల్లో కొత్తూరు మండలంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య తీరనుందని చెప్పారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఏవైనా స్తంభాలు పాతబడిపోతే వాటి స్థానంలో కొత్త స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన ప్రజాప్రతినిధులకు సూచించారు.

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలన్నింటిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. మొత్తం 53 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి, ఎంపీటీసీలు ఎర్రవెల్లి ప్రసన్న నాగరాజు చారి,రవీందర్ రెడ్డి,రాజేందర్ గౌడ్,కోఆప్షన్ సభ్యుడు విజయ్ పాల్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, జండగూడెం సుదర్శన్ గౌడ్, రవి నాయక్,రాందాస్ నాయక్,గోవర్ధన్ గౌడ్,మామిడి సిద్ధార్థ రెడ్డి, మల్లేష్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,సురేష్ గౌడ్,రాజు గౌడ్,రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

ప్రజలకు సేవలందించడమే ఎంఎస్ఎస్ఓ లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు

మెదక్ ప్రజా గొంతుక న్యూస్

మెదక్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే లక్ష్యం అని, నిరంతరం ప్రజలకు సేవలందించేందుకు మైనంపల్లి కుటుంభం అహర్నిషలు కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం మెదక్ నియోజక వర్గంలో పలు కార్యక్రమాల్లో మైనంపల్లి హన్మంతరావు పాల్గోన్నారు. మొదటగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో చిన్నారుల పేరా 25 వేల రూపాయలు పిక్స్ డిపాజిట్ చేసిన పుస్తకాలను అందజేశారు. అనంతరం హావేళిఘణాపురం మండలంలోని వాడి గ్రామంలోని శివాలయం దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హావేళిఘణపురం మండల కేంద్రంలో ఇంటర్నేట్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పాపన్నపేట మండలంలోని వివాహా వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడమే ఎంఎస్ఎస్ఓ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కోన్నారు. అందులో భాగంగా చిన్నారులకు పిక్స్ డిపాజిట్ లతో పాటు మంచినీటి సమస్య లేకుండా నియోజక వర్గంలో నేటికి చాలా వరకు బోర్లు వేశామని ఆయన మరొకసారి గుర్తుచేశారు. అంతే కాకుండా మెదక్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగా నరేందర్, ఆవుల గోపాల్ రెడ్డి, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరుశురాం, అక్బర్, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, భాస్కర్, వాడి ప్రతాప్ రెడ్డి, లింగం, బొజ్జ పవన్, సంగమేశ్వర్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల కేంద్రంలో, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి శాసనసభ్యుడు టి రామ్మోహన్ రెడ్డి హాజరై వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. వారితో పాటు ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీపీ సత్య హరిచంద్రమ్మ జెడ్పిటిసి రాందాస్ నాయక్ సొసైటీ బ్యాంక్ పి ఏ సి ఎస్ చైర్మన్ కనకం మొగలయ్య కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు స్థానిక నాయకులు, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే ప్రయాణికులకు సరిపడా బస్సులు కేటాయించాలి



రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్రాజ్ ఠాకూర్

**ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని దారి మైసమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సమ్మక్క సారలమ్మ జాతరలకు వెళ్లే ప్రయాణికులను భక్తులను దృష్టిలో ఉంచుకొని మేడారం సమ్మక్క సారలమ్మ జాతర క్షేత్రానికి గాని గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతరకెళ్లే బస్సులు గాని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సరిపడా బస్సులు నడిపించాలని అదేవిధంగా జాతర సమయం కాబట్టి రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి సురక్షితంగా ప్రయాణికులను వారు వెళ్లవలసిన గమ్య స్థానాలకు చేరవేయవలయునని టి.ఎస్. ఆర్. టి.సి గోదావరిఖని డిపో సిబ్బందితో మరియు సంబంధిత అధికారులతో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్ల కు సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వెంట కార్పోరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు ఆర్టీసీ సిబ్బంది ప్రధాన నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాపన్నపేట్ ప్రజా గొంతుక న్యూస్

పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యా బోధన చేశారు. కలెక్టర్ గా హర్ష వర్ధన్, డీఈవోగా జశ్వంత్ ,ఎంఈవోగా భిందు ,ప్రధానోపాధ్యాయులుగా స్పందన ,ఉపాద్యాయులు గా దివ్య ,వరలక్ష్మి, లక్ష్మణ్ ,నిఖిలాష్, సఫురా, నిషాత్ ,అజయ్, దుర్గేష్ గిరిబాబు వ్యవహరించారు.

ఉత్తమంగా విద్యాబోధన చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు బహుమతులు అందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం , అంజా గౌడ్, శ్యాం కుమార్, శివలింగా గౌడ్, లోక్యా, శివకుమార్, నరేందర్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, భూలిభాయి, హన్నన్, స్వప్న పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించిన ప్రోగ్రామ్ ఆఫీసర్



### -డాక్టర్. జి రాజు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గట్టు పరిధిలో ఉన్న ఆలూరు సబ్ సెంటర్ నందు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్ తీసుకున్నవారు, వ్యాక్సిన్ తీసుకొని వారి జాబితాను, ఏ ఈ ఎఫ్ ఐ కిట్ తదితర వాటిని పరిశీలించారు.ప్రతి చిన్న పిల్లల తల్లిదండ్రులకు వ్యాక్సినేషన్ గురించి మెసేజెస్ పంపాలని అన్నారు. ఎండలు ఎక్కువ అవుతుందన్న ఉదయం 10 గంటలలోపు త్వరగా పిలిపించి పిల్లలకు వ్యాక్సినేషన్ ఇవ్వాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్,మక్బూద్, ఆలూరు సబ్ సెంటర్ ఏఎన్ఎం భారతి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు



పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్ :

పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా జరిగింది. తెలుగు భాషాపండితులు స్వర్ణ ,లలిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కవితలు, పద్యాలు ,తెలుగు లో మాట్లాడటం, ఉపన్యాసం ,వ్యాస రచన అంశాలలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులు ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్ మండల నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి ,ఉపాధ్యాయులు మాధవ రెడ్డి , సోమ శేఖర్ , శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, తులసి రాం ,మధు, దుర్గ రాములు, సంజీదా ,సుహాసిని ,కళావతి, స్వాతి పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం .. కేసు నమోదు..

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.**



మండలంలోని తేనెపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సుభద్ర (32) ఈనెల ఒకటవ తేదీన తన భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు ఇరవై రోజులుగా చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్లో భర్త బొడ్డు కిరణ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## బిజెపి ది మోసగాళ్ల ప్రభుత్వం "మోడీవి చట్టబద్ధత లేని హామీలు"




-వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన, ఎస్కేయం నాయకులు

-కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం

మోసగాళ్ల ప్రభుత్వం అని విమర్శించిన రైతు సంఘాల నాయకులు

**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**

వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ సమయంలో కేంద్రంలోని బిజెపి ఎన్డిఏ ప్రభుత్వం రైతు సంఘాల నాయకులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కినందున ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. బుధవారం దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి 15 నిమిషాలు నిరసన తెలిపారు. రైతు ఉద్యమ విరమణ సమయంలో మోడీ ప్రభుత్వం కనీస మద్దతు హక్కు చట్టం చేస్తామని స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తామని రైతు రుణ విమోచన చట్టం చెప్పి , దేశ రైతాంగమును మోసం చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత పది రోజులుగా దేశవ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్నారు. ముఖ్యంగా పంజాబ్ హర్యానా ఢిల్లీ బార్డర్లో రైతులు నిరసన తెలియజేస్తుంటే బిజెపి ప్రభుత్వం వారిపై పెల్లెట్లు ప్రయోగించింది కారణంగా దాదాపు పది మంది రైతుల కంటి చూపు పోయింది వందలాది మంది రైతులకు తీవ్ర గాయాలయ్యాయని వారన్నారు. ప్రభుత్వ అనచివేత ధమనకాండ ను ఖండించాలని ప్రజలు ప్రజా స్వామిక వాదులను వారు కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం జాతీయ రైతు సంఘాల నాయకులతో నాలుగు సార్లు చర్చలు జరిపి చట్టబద్ధతలేని హామీలు ఇచ్చి తప్పించుకోస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, పెట్టుబడిదారులకు అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కార్మిక చట్టాల సవరణ విద్యుత్ సవరణ చట్టం మరొక రూపంలో వ్యవసాయ నల్ల చట్టాల బిల్లు తీసుకురావడానికి ప్రయత్నించడం వంటి దుర్మార్గమైన ప్రయత్నాలు చేస్తున్నది. అలాగే ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా అవినీతిని చట్టబద్ధం చేసి వేలకోట్ల రూపాయలు దండుకున్నది సుప్రీంకోర్టు దానికి వ్యతిరేకంగా తీర్పునీయడంను వారు హర్షించారు. ఈ నిరసన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, కోరబోయిన కుమారస్వామి, వీరగోని శంకరయ్య, సుంచు జగదీష్, బైరబోయిన ఐలయ్య, మైదం పాణి, ఎండి బషీర్, ఎండి పాషా, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్పయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



బిజేపి జిల్లా అధ్యక్షులు

చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి...

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా ఈ నెల 24 వ తేదిన రామగుండం నియొజకవర్గంలో జరుగనున్న విజయ సంకల్ప యాత్రకి సంబందించిన పోస్టర్ ని ఈరోజు మంథని బిజేపి పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి బిజేపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది.పొస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారితో పాటుగా పాలకుర్తి జెడ్పిటీసి బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి పాల్గోన్నారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్రని బిజేపి నాయకులు, కార్యకర్తలందరూ కలిసి యాత్రని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా గాండ్ల ధర్మపురి,కొమల మహేష్,కొండపర్తి సంజీవ్,కొమ్మల స్వామి,మచ్చ విశ్వాస్,నవీన్ గౌడ్,పైతరి రాజు, బరుపటి నారాయణ,పవన్,చల్ల నవీన్,ధర్మాజి వినయ్,మహేందర్, సుమంత్ పటేల్ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం.





పార్టీ బలోపేతానికి అన్ని డివిజన్లలో పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తాం..

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా/బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు చిత్తశుద్ధితో పనిచేశారని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రిని చేసుకునే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం.



**పార్టీ బలోపేతానికి అన్ని డివిజన్లలో పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తాం..**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి..**

ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా/బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరు చిత్తశుద్ధితో పనిచేశారని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రిని చేసుకునే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ సర్కారు

-ఆరు గ్యారెంటీలు 13 హామీల పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
-రుణమాఫీ, రైతు భరోసా పేరిట రైతులను మోసం చేసిన తెలంగాణ సర్కార్
-డిపాజిట్లు రాని పార్టీ భాజాపా తో పొత్తు పెట్టుకోవడమా..?
-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**
ఘనపూర్ మండల కేంద్రం లో జరిగిన కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార లక్ష్యంగా, హద్దులు లేని అమలుకు వీలుకాని హామీలను ఇచ్చిందని, ఆరుగ్యారంటీలు పేరిట 13 హామీలు, కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టో పేరిట, మరియు వివిధ డిక్లరేషన్ ల పేరిట దాదాపు 420 హామీలు ఇచ్చారని,

ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే 53,193 కోట్లు బడ్జెట్ లో పెట్టారని ,వీరు పెట్టిన బడ్జెట్ ఏ మూలాన సరిపోదన్నారు. మొత్తంగా ఎన్నికల ముందు ప్రజలను భ్రమల్లో పెట్టి మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మర్చిపోయి ప్రజలకు మొండి

చేయి చూపించారన్నారు. రైతు ఋణ మాఫీ, రైతు భరోసా పేరిట రైతులను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి, యువ వికాసం పేరిట యువతను మోసంచేసిందని అన్నారు. మహాలక్ష్మి పేరిట మహిళలను మోసం చేశారన్నారు. అంబెడ్కర్ అభయహస్తం పేరిట ఎస్సీలను, ఎస్టీలను మోసం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరిట పేద ప్రజలను మోసం చేశారు.

మొత్తంగా ఆరు గ్యారెంటీల పేరిట తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు.

చేయూత పేరిట పెన్షన్లను 2000 వేల నుండి 4000 వేలకు కు పెంచుతామని చెప్పి వృద్ధులను, వితంతులను, వికలాంగులను మోసం చేశారని మండిపడ్డారు.

అలాగే 13 శాతం ఓట్లు రాని భాజపా బీఆర్ఎస్ గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు.

కిషన్ రెడ్డి తెలంగాణ కు తెచ్చిన నిధులు ఎంటో చెప్పాలని, సంస్కృతి లేకుండా మాట్లాడుతున్నారని, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హెూదా, ఖాజీపేట కు కోచ్ ఫ్యాక్టరీ తేలెకపొయారన్నారు.

తెలంగాణ లో ఓటు అడిగే హక్కు బిజెపి కి లేదని, బిజెపి నాయకులు ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో స్థానిక మండల, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

-సికేఎం ప్రభుత్వ కళాశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా
-ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ రావు



**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**
వరంగల్ దేశాయిపేటలోని సికేఎం ప్రభుత్వ కళాశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన, ప్రిన్సిపాల్ డాక్టర్ జి శశిధర్ రావు మాట్లాడుతూ.. మాతృభాషను మరిచిపోతే మాతృమూర్తిని మర్చిపోయినట్లేనని, కాబట్టి విద్యార్థిని విద్యార్థులందరూ.. మాతృభాష యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలని మన భాష పట్ల అంకిత భావం పట్టుదల పెంపొందించుకోవాలని, ఏ దేశంలో ఉన్నా, ఏ రాష్ట్రంలో ఉన్నా మన మాతృభాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని, ప్రాథమిక విద్య మాతృభాషలో చదువుకున్న వాళ్లకు మానసిక పరిపక్వత బాగా పెంపొందుతుందని కొరియాడారు. పరభాషా జ్ఞానాన్ని సంపాదించి మాతృభాషలో దాని యొక్క అర్థం వివరణ తెలుసుకోవాలని ఈ విధంగా ఎన్ని భాషలు వచ్చినా మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు మాతృభాష ను ప్రేమించారు. కాబట్టే ఆయన అనేక ఇతర భాష గ్రంథాలను తెలుగులోకి అనువాదం చేశారని విద్యార్థులందరూ.. ఆయనను ఆదర్శంగా తీసుకొని మాతృభాషపై పట్టు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే బ్లూమ్స్ పబ్లిక్ స్కూల్ కొత్తవాడ వరంగల్ విద్యార్థిని విద్యార్థులు సికెఎం కళాశాలకు విచ్చేసి జువాలజీ, బోటనీ , ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాలలో ఉన్నటువంటి మ్యూజియం మరియు ల్యాబ్ లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్లూమ్స్ కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ సికెఎం కళాశాల ప్రిన్సిపల్ గారికి పుష్పగుచ్ఛములు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ధర్మారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, డాక్టర్ ఉదయలక్ష్మి, డాక్టర్ ధర్మయ్య, తెలుగు విభాగం అధ్యాపకులు కృష్ణవేణి, శాఖమూరి రవీందర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

-కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు
-అనిల్ యాదవ్ కు రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల
-హర్షం వ్యక్తం చేసిన అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు



**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**
కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు అనిల్ యాదవ్ కు రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ లో రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రూట్ మార్కెట్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొంగల చెన్నమల్లు యాదవ్, మహిళా కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, సంపత్ యాదవ్, సాధం సునీల్, గడల రమేష్, జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజ్ యాదవ్, దేశాయిపేట అధ్యక్షుడు మేకల సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సి. సి రోడ్ పనులను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం లోని మోహనరావుపేట గ్రామం లోని నల్ల పోచమ్మ ఆలయం లో పూజలు నిర్వహించి, నల్ల పోచమ్మ ఆలయం వరకు సి.సి రోడ్ నిర్మాణానికి జువ్వడి కృష్ణా రావు పరిశీలించారు. ఈ సి.సి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ జువ్వడి కృష్ణా రావుకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే గ్రామం లో రెండు సి .సి రోడ్ లు రావడం తో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సరికెళ్ళ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కిషన్ రావు, ఎంపీటీసీ కారుకూరు నర్సయ్య, మాజీ సర్పంచ్ పూదరి నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాక రాజేష్, బొడ్డు మల్లేశం, గుండవేణి రాజలింగం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాగర్ల మహేష్,బొడ్డు మల్లేశం,దుంపేట రమేష్,గుండవేణి రాజలింగం,మంతెన లక్ష్మి రాజం,పత్తిపాక రాజేందర్ ,జాగర్ల రెడ్డి,లింగంపల్లి నరేష్, సరికేల్ల వెంకటేష్,సంద మహేష్,నల్ల శేఖర్,నల్ల గంగరాజం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,రంగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల కేంద్రంలో, వీరాంజనేయ స్వామి టెంపుల్ పోయే రోడ్డుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్ ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్రమ్మ వికారాబాద్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు బోల్సాని భీమ్ రెడ్డి సొసైటీ బ్యాంక్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ కుల్కచర్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ ఆనందం రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ కడుమూరి రాంరెడ్డి గోపాల్ రాజు వెంకటయ్య కృష్ణ రాములు గోవర్ధన్ రెడ్డి మురళి గణేష్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## చట్టసభల్లో వాటాకై బిసి మహా పాదయాత్రను "విజయవంతం చేయండి"



-ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్

**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**
సకల సామాజిక రంగాలలో మేము ఎంత మందిమో మాకు అంత వాటా కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా చట్టసభల్లో బిసి వాటా సాధన కోసం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్ పల్లి నుండి మార్చి ఒకటి నుండి జరుగు బిసి మహా పాదయాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆలిండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే చట్టసభల్లో సమాన వాటాతో మాత్రమే సాధ్యమవుతుందని, ఆ వాటా సాధన కోసం పోరాటాలకు పుట్టినిల్లు, వీరులను కన్న తెలంగాణ గడ్డ నుండి ప్రారంభమై బహుజన వీరుల ఉద్యమ ప్రాంతాలను సందర్శిస్తూ.. సాగే ఈ యాత్ర దేశవ్యాప్తంగా కొనసాగించి అంతిమంగా చట్టసభలలో వాటా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ వెలుగు వనితక్క మాట్లాడుతూ.. ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న బీసీలకు పాలనలో వాటా మాత్రం దక్కడం లేదని ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ఉన్నాయని ఆదిపత్య కులాలు అధికారం హస్తగతం చేసుకున్నారని నిత్యం శ్రమలో పాల్గొనే బిసి లకు మాత్రం ఎలాంటి రిజర్వేషన్లు లేక అధోగతి పాలవుతున్నారని అన్నారు. చట్టసభల్లో వాటా సాధన కోసం బిసి వీరులైన పండగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, శ్రీకాంతాచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న లను స్ఫూర్తిగా తీసుకొని చేస్తున్న బిసి మహా పాదయాత్రలో మహిళలు, యువత ఉద్యమకారులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి రైటర్స్ వింగ్ నాయకుడు డాక్టర్ చిత్తం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మేమెంత మందిమో మాకంత వాటా కోసం బిసి కుల గణన చేపట్టి చట్టసభల్లో రాజ్యాంగబద్ధంగా బిసి లకు వాటా సాధించే యుద్ధంలో మేధావులు, ప్రగతిశీల వాదులు, విద్యార్థులు, సామాజిక న్యాయం కోరుకునేవారు పాల్గొని చట్టసభలలో బిసి వాటా సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో, రాష్ట్రంలో జరిగిన ఎన్నో పోరాటాలలో ఎన్నో త్యాగాలు చేసిన బిసి లు నేడు బిసి ల కోసం సాగే పోరులో కీలకంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ జాక్ రాష్ట్ర నాయకులు ఏటిగడ్డ అరుణక్క, చాపర్తి కుమార్ గాడ్గే, పద్మజా దేవి, దిడ్డి ధనలక్ష్మి, సద్గుణ, న్యాయవాది కూనూరు రంజిత్ గౌడ్, వివిధ సంఘాల నాయకులు ఐతం నగేష్, న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్, సిద్ధి రాజు యాదవ్, గోధుమల కుమారస్వామి, కూరాకుల భారతి, చంటి ముదిరాజ్, సూర స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ మొక్కు తీర్చుకున్న అడుప మహేష్

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గెలుపు లో భాగంగా
-తన కుమారుడి ఎత్తు బంగారం "బెల్లం" సమ్మక్కకు సమర్పించిన అడుప మహేష్



**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**
వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు విజయం సాధించడంతో బుధవారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 14వ డివిజన్ అధ్యక్షుడు అడుప మహేష్ తన మొక్కు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.. వర్ధన్నపేట నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కేఆర్ నాగరాజు విజయం సాధిస్తే మేడారం సమ్మక్క సారక్క తల్లులకు తన కుమారుడు అడుప రాహుల్ నిలువెత్తు బంగారం 47 కేజీల (బెల్లం) బంగారం సమర్పిస్తానని మొక్కుకొని బుధవారం నెరవేర్చినట్లు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి శివమహాదేవాలయం నూతన కమిటీలు ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, లింగోజి గూడ శివమహాదేవ ఆలయ కమిటిల నియామాక పత్రాలను కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుతో కలిసి అందజేశారు.శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా బొబ్బిళ్ళ మురళి ,సభ్యులుగా కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం,పోలోజు శ్రీలత, తూర్పాటి నరసింహా లను నియమించారు.లింగోజీగూడెం శివమహాదేవ ఆలయ కమిటీ చైర్మన్ గా బండమీది ఎల్లయ్య సభ్యులుగా బాతరాజు యాదయ్య, మందోరి నరేష్,బోసిఅన్నపూర్ణ,బాతరాజు స్వామిలను నియమించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ఆకుల ఇంద్రసేనారెడ్డి,బోయదేవేందర్,సుర్వి నరసింహాగౌడ్, పబ్బురాజుగౌడ్,ఉబ్బు వెంకటయ్య,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, మొగుదాల రమేశ్గౌడ్,అంతటి బాలరాజు,తిగుళ్లచంద్రన్న,పాలడుగు వెంకన్న, ఊదరినరసింహా, ఏర్రగోని లింగుస్వామి,చింతలసాయిలు,ఆవుల ఏసు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పలలను అందిస్తా: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ప్రజా గొంతుక:వికె

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించి అండగా ఉంటానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిందని త్వరలో మిగిలిన నాలుగు గ్యారంటీలను అమలు చేసి ప్రతి ఇంటికి అన్ని పథకాలను అందేలా చూస్తామనీ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి గ్రామల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు సేవలను అందిస్తామన్నారు. మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి స్వప్న జెడ్పిటిసి అన్నపూర్ణ ,వైస్ ఎంపీపీ సుజాత నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,కిషన్




రావు ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంగపహాడ్ రోడ్లు మరియు పాఠశాల వసతులు "పరిశీలించిన ఎమ్మెల్యే"

-విద్యార్థులు కష్టపడి చదవాలి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి
-తక్షణమే పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన
-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 2వ డివిజన్ వంగపహాడ్ ఎస్సీ కాలనీ రోడ్లను పరిశీలించిన అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి, విద్యార్థినీలతో మాట్లాడి పాఠశాలలోని వసతుల గురించి తెలుసుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించి మరుగుదొడ్లు మరియు తదితర సమస్యల మీద విద్యాశాఖ అధికారితో మాట్లాడి సత్వరమే పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని అలాగే పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తదనంతరం పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినీలతో మాట్లాడి ఎస్ఎస్సి ఎగ్జామ్ లో పాఠశాలకు మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలి ప్రతి ఒక్కరు ఈ కొద్ది రోజులు బాగా కష్టపడి చదవాలని ఆల్ ది బెస్ట్ చేసి ఉత్సాహం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యుడు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వంగపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్ల తో పాటు తదితరులు



పాల్గొన్నారు.

# నూతన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ రాష్ట్రం లో ఇటీవల జరిగిన బదిలీ లో భాగంగా కోరుట్ల యూనిట్ ఆఫీస్ లోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన రంజిత్ బదిలీలపై వెళ్లగా నూతన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నీ కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి బుదవారం రోజున కోరుట్ల యూనిట్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.



# వస్త్ర దుకాణం దగ్ధం సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు నాయకులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని చిన్న అగ్రహారం రోడ్డు లోని వస్త్ర దుకాణం ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఈ ప్రమాదంలో దాదాపు రెండు లక్షల పైగా నగదు తో పాటు లక్షలాది రూపాయల వస్త్రాలు కాలిపోయాయి. వస్త్ర దుకాణ యజమాని చంద్రబాబు కథనం మేరకు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల తమ దుకాణం పూర్తిగా కాలిపోయిందని చెబుతున్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ, గద్వాల మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గొంగళ్ళ రంజిత్ కుమార్ తదితరులు వేరువేరు సమయాల్లో సంఘటన స్థలానికి వచ్చి ప్రమాదాన్ని పరిశీలించడంతోపాటు బాధితుడి ని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.బాధితుడు చంద్రబాబును అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీటి తో బాధితుడు జడ్పీ చైర్మన్ సరితమ్మ, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లకు ఈ సంఘటన వల్ల తనకు జరిగిన నష్టాలను తెలియపరిచారు. వారు బాధితుని ఓదార్చడంతోపాటు నష్టపరిహారం వచ్చే విధంగా తమ తమ వంతుగా కృషి చేసి ఆదుకుంటామని అన్నారు.



# కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గ నియామకం



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు బింగి వెంకటేష్ పట్టణ నూతన కార్యవర్గాన్ని నియమించారు.పట్టణ ప్రధాన కార్యదర్శిగా చెట్లపెల్లి సాగర్,ఉపాధ్యక్షులుగా ఎర్ర రాజేందర్, కంటం ఉదయ్ ఉరుమాండ్ల బ్రమ్మం, ముల్క ఆంజనేయులు, అదిపెల్లి మహేష్, వల్లోజి నగేష్.కార్యదర్శులుగా నల్ల రాజేందర్, తోట రాజేశం, గడ్డం రాజశేఖర్, చెటీపెల్లి ఓంప్రకాశ్, నారవేని అశోక్, పిట్టల హేమలత, అందుర్తి శ్రీనివాస్, జాప నరేష్.కార్యవర్గ సభ్యులుగా మ్యాకల గణేష్, చింతకింది గోపాల్, జాగిలం శంకర్, సంపతి మల్లేశం, ఏం . ఎస్ అక్మల్, సంకు రమేష్, నేమురి విజయ్, ఆడేపు నవీన్, ఏం.ఏ చాంద్ పాషా,తునికి శ్యామ్.కోశాధికారిగా గుద్దేటి రాజేందర్,యువ మోర్చా అధ్యక్షులుగా కళల సాయి చందు,కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎల్లల నారాయణరెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులుగా బెక్కం అశోక్మహిళ మోర్చా అధ్యక్షురాలిగా ఐలపురం పద్మామైనార్టీ మోర్చా అధ్యక్షులుగా ఏం.డి ఆర్షద్ మసూద్ (అమ్ము),ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా గంద్ర వెంకటేష్ లను నియమించారు.

# మేడారం వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను బుధవారం దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఎమ్మెల్యేకు ఆలయపూజారులు ఘన స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం జాతర పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాసేపు తిరుగుతూ భక్తులతో మాట్లాడిఏర్పాటు చేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దే సిద్ధి లింగం,మాజీ కౌన్సిలర్ గజ్జల నర్సిరెడ్డి,నర్మెట్ట మండల కన్వీనర్ పెద్ది రాజి రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు నీల రామ్ మనోహర్, గుర్రం నాగరాజు,తిప్పారపు విజయ్,యూత్ టౌన్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా నాగరాజం,ప్రధాన కార్యదర్శిగా జంపయ్య లు ఏకగ్రీవ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/రఘునాథ పల్లి:

టీఎస్ యుటిఎఫ్ రఘునాథపల్లి మండల అధ్యక్షునిగా చిదురాల నాగరాజం మరియు ప్రధాన కార్యదర్శిగా టేకులపల్లి జంపయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీహరి,పరిశీలకులుగా పి.ఇన్నారెడ్డి లు వ్యవహరించారు.మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా ఏ.శ్రీనివాసులు,ఎం.కౌన్సలతీన,కోశాధికారిగా బి.పవన్ కుమార్,కార్యదర్శులుగా భాస్కరాచారి, నరసింహులు,విజయ, వినోద,వెంకటేశ్వర్లు చక్రధర్ లు ఎన్నికైనారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజం మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి.ఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,పి.ఆర్.సిని వేగవంతం చేయాలని కోరారు.ప్రధాన కార్యదర్శి జంపయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,బదిలీలు,పదోన్నతులు చేపట్టాలని,డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.
ఇరుగు పుల్లారావు



మధిర వాస్తవ్యులు మేరపోగు అనిల్ వెంకటరమణి కుమారుడు ప్రగ్నేష్ రోవర్ పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.ప్రగ్నేష్ రోవన్ మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము. మేరపోగు అనిల్ వెంకటరమణి ఈరోజు ఈరోజు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవా సదనముమానసిక దివ్యంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423.

# ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందజేసిన డబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



సమాచార హక్కు రక్షణ చట్టం 2005,యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రేసిడెంట్ డబ్బటి శేఖర్ ఫిబ్రవరి 28 తేదీ నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్దిని, విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వని యెడల ఇబ్బందులకు గురిచేసిన ప్రైవేట్ కళాశాలల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.

# పురవీధుల మీదుగా శ్రీ ఉమామహేశ్వరుల వారి రథోత్సవం

ప్రజా గొంతుక గద్వాల టౌన్:



గద్వాల పట్టణంలోని కుంట వీధి రాయచూరు మఠం శివాలయంలో బుధవారం శ్రీ ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం ఈ దేవాలయం నుంచి శ్రీ ఉమామహేశ్వరుల వారి ఉత్సవ విగ్రహాలను రథం పై ఉంచి గద్వాల పట్టణ వీధుల మీదుగా గాంధీ చౌక్ లోని శ్రీ వీరభద్ర దేవాలయం వరకు రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో, స్వామి అమ్మవార్ల నామ స్మరణలతో దర్శించుకున్నారు. భక్తులు మంగళహారతులు కొబ్బరికాయలు సమర్పించారు. వైభవంగా సాగిన ఈ రథోత్సవాన్ని భక్తులు కనులారా తిలకించారు.

# వనంలో నుండి జనంలోకి వచ్చిన సారలమ్మ



## మంచిర్యాల గోదావరి నది తీరాన పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల బుధవారం పట్టణములో మున్సిపాలిటీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పర్యవేక్షణలో.గోదావరి నది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతరకి మొదటిరోజు భక్తుల హర్షధాన్యాల మధ్య సారాలమ్మని మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కుక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు సారధ్యంలో మేడారం నుండి వచ్చిన కోయ సాంప్రదాయాల ఆచారాలతో కొలువుతీరినారు భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు పోలీస్ శాఖ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా మున్సిపాలిటీ వారి సహకారంతో పకడ్బందీగా విధులు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ కమిటీ మెంబర్స్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ ఆర్కె వన్ఎలో కొలువుదీరిన సారలమ్మ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మందమారి జీఎం ఏ మనోహర్ దంపతులు



ప్రజా గొంతుక న్యూస్ బుధవారం. సింగరేణి యజమాన్యం మందమారి ఏరియా లోప్రతిష్టాత్మకంగా రామకృష్ణాపూర్ వన్ ఏలో.సమ్మక్కసారలమ్మ జాతరను మొదటి రోజు సారలమ్మ ను డప్పు చప్పుళ్లతో మేల తాళాలతో,గుస్సాడి నృత్యాల తో సారాలమ్మను గద్దెపై మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ ప్రతిష్టించారు. జాతరలో భక్తులు భక్తిశ్రద్ధలతో. పాల్గొని అమ్మవారి మొదటి రోజు అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు ఏలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా మందమారి రామకృష్ణాపూర్ సింగరేణి యజమాన్యం వాలంటీర్ వ్యవస్థ పోలీసుల సహకారంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పట్లు చేసినారు

ఈ కార్యక్రమం లో ఎస్ ఓ జి ఎం రాజేశ్వర్ రెడ్డి. రాజేశ్వర్ రెడ్డి, ఏ ఐ టి యు సి గుర్తింపు సంఘం ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య. జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు భాగ్యలక్ష్మి కేతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్, జంగం కల యూనియన్ నాయకులు అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

దెందుకూరు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందిపాటి భాస్కర రావు గారి దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన మదిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్ణాటక రామారావు మండల కాంగ్రెస్ నాయకులు నిడ మానూరి వంశీకృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఎస్ టి సెల్ అధ్యక్షులు రమణ నాయక్ కోట శ్రీనివాసరావు కోట కిరణ్ షేక్ హుస్సేన్ కిలారు దుర్గ నరేష్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పగిడిపల్లి డేవిడ్ పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్ బొల్లెద్దు రాజేంద్ర ఆదిమూలం శ్రీనివాస్ నంద్రు నాగార్జున తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ చెక్ పోస్టులఏర్పాటు.



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రమ ఇసుక గనులు మరియు ఖనిజాల రవాణా, పొరుగు రాష్ట్రాలు మరియు జిల్లాలో భారీ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన జిల్లా జిల్లా కలెక్టర్ ప్రియాంక అల యంత్రాంగం, అక్రమ ఇసుక/కంకర రవాణా-జాయింట్ ఇన్స్పెక్షన్ బృందాలను రెవెన్యూ, పోలీస్, ఆర్టీవో మరియు మైనింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందిగోదావరి నది మరియు దాని ఉపనదులు జిల్లాలోని వివిధ మండలాల గుండా వెళుతున్నాయి మరియు తాపీపని సమయంలో భారీ ఇసుకను నిల్వలు మరియు ఇప్పుడు జిల్లాలో నాణ్యమైన ఇసుక ఖనిజాలు అందుబాటులో ఉన్నాయి.గోదావరి నది మరియు దాని ఉపనదుల నుండి భారీ మొత్తంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చింది మరియు పొరుగు రాష్ట్ర ఇసుక వాహనాలు మన భూభాగాల గుండా ఎక్కువగా అర్ధరాత్రి వేళల్లో వెళుతున్నట్లు సమాచారం. %d% వార్తా పత్రికలలో ప్రతికూల వార్తలు ప్రతిరోజూ కనిపించడం మరియు అడ్మినిస్ట్రేషన్కు నిరంతరాయంగా సందేశాలు అందుకోవడం వంటి సమస్యల కారణంగా న జిల్లా స్థాయి ఇసుక మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులందరితో ఏర్పాటు చేయడంతోపాటు అక్రమ ఇసుక రవాణాను నిరోధించేందుకు చెక్ పోస్టులు, రెవెన్యూ, పోలీస్, ఆర్టీవో, మైనింగ్ శాఖలతో సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో ఇసుక తరలింపుపై గట్టి నిఘా పెట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.అందువల్ల, కింది ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అక్రమ ఇసుక రవాణా మరియు 24/7 కట్టుదిట్టమైన నిఘాను రూపొందించారు.

# మరోసారి మోడిని గెలిపించడమే విజయ సంకల్ప యాత్ర లక్ష్యం

### దర్శనీక, ధైర్యశాలి మోడీ : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
### అబకీ బార్ మోడి సర్కార్ :డీకే అరుణ

దేవరకద్ర (ప్రజా గొంతుక)వికె



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు %ణఖ% అరుణ కు మంగళ హారతులు ఇచ్చి.. నుదుట తిలకం దిద్ది.. స్వాగతించిన నియోజకవర్గ మహిళలు, కార్యకర్తలు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తాం, అబకీ బార్ మోడి సర్కార్,ఔర్ ఎక్ బార్ మోడి సర్కార్ అని అన్నారు.

మరోసారి మోడిని గెలిపించడమే విజయ సంకల్ప యాత్ర లక్ష్యం తెలంగాణ ప్రజలు కూడా మోడిని గెలిపించుకుంటామని చెబుతున్నారు.ఉగ్రవాదుల దాడులను తిప్పికొట్టిన ఘనత మోడీదే,పుల్వమా దాడిలో మన సైనికులను పొట్టన పెట్టుకున్న వారిని వారి దేశానికి వెళ్లి మట్టుబెట్టించిన దర్శనిక ధైర్యశాలి ప్రధాని మోడి అని పేర్కొన్నారు.

విశ్వఖర్మ పేరుతో కులవృతులకు ప్రోత్సహం, రైతుల సంక్షేమ కోసం అనేక సంస్కరణలు చేసిన వ్యక్తి మోడి, దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడీని గెలిపించుకోవాలి అని తెలిపారు.మరికల్ నుంచి నారాయణ పేట్ మీదుగా నేషనల్ హైవే నిర్మానానికి కృషి చేస్తాం అని,వికారాబాద్ - కృష్ణా రైల్వే లైన్ లు కూడా తీసుకొచ్చిన ఘనత బిజెపిదే అని అయోధ్య లో భవ్య రామ మందిరం నిర్మించిన రాముల వారి దూత మోడిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రజా ప్రతినిధులు, పదాధికారులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్లో ఈనెల 25,26 తేదీలలో

## జరుగు అఖిల భారత విద్యార్థుల సదస్సును విజయవంతం చేయండి.

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తు విద్యా కాషాయకరణ కార్పొరేటీకరణను ప్రేరేపిస్తూ శాస్త్రీయ విద్య స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు పరిచేదిశలో నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ ఆరోపించారు.

బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సదస్సుకు సంబంధించిన పోస్టర్లను,కరపత్రాలను ఓయూ, కేయూ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి పేట భాస్కర్ ఆవిష్కరించారు.

ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 25, 26 తేదీలలో హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు బుద్ధి జీవులు మేధావులు, ప్రొఫెసర్లు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు రెండు రోజులపాటు ఈ సదస్సులో పాల్గొని ఎం.ఈ.పి-2020 వలన బడుగు బలహీన అణగారిన వర్గాలకు విద్య వ్యవస్థలో జరిగే నష్టాలను ఈ చర్చలో వివరిస్తారని పేట భాస్కర్ తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫీ పరిశోధక విద్యార్థి అజాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేశారనీ, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ -2020తో పాటు నూతన విద్యా పాఠ్య ప్రణాళిక-2023ను తీసుకొచ్చి స్వేచ్ఛ,సమానత్వం,లౌకితత్వం అనే రాజ్యాంగ విలువల స్థానంలో మనుధర్మన్ని అమలుచేసే ప్రయత్నము చేస్తున్నారని డార్విన్ సిద్ధాంతాన్ని తొలిగిస్తాం ,హెడ్గేవర్ పాఠాన్ని ప్రవేశ పెడతాం అని చెప్తున్నారని పెద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే ఇలాంటి ప్రయత్నంలో దేశ వ్యాప్త విద్యార్థులందరిని ఏకం చేసి సమాన శాస్త్రీయ విద్య కావాలని, అంద విశ్వసలను పెంచే విద్య విధానాలు వెనక్కి తీసుకోవాలని అజాద్ డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో భారత్ బచావో జిల్లా కో - ఆర్డినేటర్ పిట్టల నారాయణ, జిల్లా సలహాదారు మహ్మద్ షేక్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, టిపివైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు,మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీవారి, భారత్ బచావో జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజాగౌడ్, చిట్యాల అన్వేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అక్రమ్,ముసేప్ విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు శ్రావణ్, గణేష్, నాగరాజు, జయసూర్య, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



### -బడుగు బలహీన వర్గాల ప్రజల మొహాల్లో చిరునవ్వులు చూడడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
### -అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఫిబ్రవరి 21 (ప్రజా గొంతుక):

అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. బుధవారం వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం స్టేషన్ రోడ్ లోని మహేశ్వరి గార్డెన్స్ లో వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులు, వికలాంగుల ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు అర్హత కలిగిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే నెలలుగా పెండింగ్ లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో అధికారులు ఎంతో కష్టపడి సకాలంలో చెక్కుల పంపిణీ పూర్తి అయ్యేలా కృషి చేశారని మంత్రి ప్రశంసించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి సంబంధించి 4 కోట్ల 46 లక్షల 51 వేల 736 రూపాయల విలువ కలిగిన 446 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల మొహాల్లో చిరునవ్వులు చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అంతిమ ధ్యేయమని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య. మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కు ల పంపిణీ తో పాటు

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి సంబందించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో విద్యార్తినికి 4%+% స్మార్ట్ ఫోన్ అలాగే ఎకనామికల్ సపోర్ట్ స్కీం కింద ఉపాధి అవకాశాల నిమిత్తం ఇద్దరు దివ్యంగులకు యాభై వేల చొప్పున లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ అహ్మద్, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, సంబంధిత కార్పోరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వనమంతా జనమయం



**-ఉద్వేగభరితం.. మేడారం..**
**- లక్షలాది జనాల నడుమ గద్దెపై సారలమ్మ**
**- నేడు సమ్మక్క రాక**

-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ములుగు/తాడ్వాయి

వనమంతా జనమయంతో మేడారం మహా జాతర ఉద్వేగభరితంగా ప్రారంభమైంది. ఆదివాసీల సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించే డప్పు డోలు వాయిద్యాలతో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన జాతర.. జనసంద్రంగా మారింది. లక్షలాది మంది ఎదురుచూస్తుండగా వనదేవత సారలమ్మను వడ్డె కాక సారయ్య, ఇతర వడ్డెలు బుధవారం రాత్రి గద్దెలపై ప్రతిష్ఠించారు. ముందుగా మేడారం గ్రామానికి 3 కి.మీ దూరంలోని కన్నెపల్లిలో మధ్యాహ్నం నుండే సారలమ్మ దేవాలయం వద్ద మహిళలు ముగ్గులు వేసి అలంకరించారు. పూజారి కాక సారయ్య.. ఆదివాసీ ఆచార, వ్యవహారాలతో పూజలు చేయగా.. మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు గుడి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వడ్డెలు డోలు వాయిద్యాలు వాయిస్తూ, కొమ్ములూదుతూ ముందుకు కదలగా మహిళలు దండాలు పెడుతూ స్వాగతం పలికారు. ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో అంకిత్, ములుగు జిల్లా అడిషనల్ ఎస్పీ సంకీర్త్, డీఎస్పీ రవీందర్ నేతృత్వంలోని భారీ బందోబస్తు, రోప్ పార్టీ నడుమ వడ్డేలు సారలమ్మలను తోడ్కొని బయలుదేరారు. జంపన్నవాగు మీదుగా లక్షలాది మంది ప్రజల నడుమ సారలమ్మ గద్దెలపై కొలువుతీరింది. దారి పొడవునా వడ్డెలను తాకడానికి మహిళలు తీవ్రంగా ప్రయత్నించారు. వడ్డెలు సజావుగా సారలమ్మను తీసుకురావడానికి ఆదివాసీ సంఘం, తుడుందెబ్బ యువకులు వారికి రక్షణగా నిలిచారు. సారలమ్మను వడ్డె కాక సారయ్య గద్దెలపై ప్రతిష్టించాక, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ తదితరులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో సారలమ్మను దర్శించుకున్నారు.

%ూశ్రీశ్రీ్ష్త్రవ టశీతీవర్ ఎఱతీష్త్ర%గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు



సారలమ్మను కన్నెపల్లి నుంచి తీసుకొస్తున్న క్రమంలోనే మేడారానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి మంగళవారం ఉదయం పెనక వంశీయులైన వడ్డెలు పగిడె రూపంలో ఉన్న సమ్మక్క భర్త పగిడిద్దరాజును తోడ్కొని గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో రాత్రి బస చేశారు. అనంతరం బుధవారం ఉదయం తిరిగి కాలినడకన బయలుదేరి సాయంత్రం జంపన్నవాగు పరిసర ప్రాంతం మీదుగా మేడారం గద్దెల వద్దకు తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. అలాగే, మేడారానికి 18 కి.మీ దూరంలో ఉన్న ఏటూరునాగారం మండలం కొండాయిలో ఉన్న గోవిందరాజులు దేవాలయంలో వడ్డెలు పొదెం బాబుతో పాటు మరికొందరు పూజారు లు ప్రత్యేక పూజలు నిర్వహించి పగిడె రూపంలో ఉన్న గోవిందరాజులను తీసుకుని బుధవారం కాలినడకన బయలుదేరారు. దేవాలయం నుండి వడ్డెలు బయటకు రాగానే గ్రామానికి చెందిన మహిళలు దండాలు పెడుతూ స్వాగతం పలికారు. రాత్రికి మేడారం గద్దెలపై గోవిందరాజును ప్రతిష్ఠించారు. కాగా, చిలుకలగుట్ట నుంచి గురువారం సమ్మక్కను గద్దెలపైకి తీసుకురానున్నారు. జాతరలోని పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్లు వేణుగోపాల్, శ్రీజ, ఐటీడీఏ పీవో అంకిత్, ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్, అడిషనల్ ఎస్పీ సదానందం, డీసీపీ మురళీధర్, తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు కోరెగట్ల లక్ష్మణ్‌రావు, ఏటూర్‌నాగారం తహసీల్దార్ ఖాజా సిదరొద్దీన్, సీఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజం-లెనినిజం ప్రపంచానికి దారి దీపాలు




**- భారత్‌లో నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకోవాలి**

**- దేశంలో మతోన్మాదాన్ని తిప్పికొట్టాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య**

**హైదరాబాద్‌లో రెడ్‌బుక్ డే సందర్భంగా 'లెనిన్ ఓ విప్లవాయుధం' పుస్తకం సామూహిక పఠనం**

హైదరాబాద్:
మార్క్సిజం-లెనినిజం ప్రపంచానికి మార్గం చూపుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. భారత్‌లో నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకోవాలని చెప్పారు. దేశంలో మతోన్మాదం విస్తరిస్తున్నదనీ, దాన్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెడ్ బుక్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ లెనిన్ ప్రతిపాదించిన సిద్ధాంతం, సాధించిన విజయాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ప్రాసంగికత ఉందన్నారు. దేశంలో పార్టీ పునాది చెదిరిపోతున్నదనీ, బలహీనపడుతున్నదని ఆవేదన చెందడం కంటే రష్యన్ పార్టీ చరిత్రను అధ్యయనం చేయడం మంచిదన్నారు. 1914లో రష్యాలో లెనిన్ కూడా ఒక దశలో ఒంటరివాదయ్యారని గుర్తు చేశారు. అయినా 1917 అక్టోబర్‌లో సోవియట్ యూనియన్ విప్లవాన్ని సాధించిందనీ, దానికి లెనిన్ నాయకత్వం వహించారని చెప్పారు. పార్టీ పునాది చెదిరినా, అననుకూల పరిస్థితులొచ్చినా ఆందోళన అవసరం లేదనీ, సోషలిజమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవం లేదంటూ లెనిన్ చెప్పారని గుర్తు చేశారు. నేడు దేశంలో మూడోసారి మోడీ అధికారంలోకి వస్తారన్న ప్రచారం జరుగుతున్నదని చెప్పారు. అయితే దేశం ఏమవుతుందోనని ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన ఉందన్నారు. దేశంలో మతశక్తులు గెలవకూడదన్నా, మతోన్మాదం పోవాలన్నా లెనిన్ రచించిన 'ఏం చేయాలి'అనే పుస్తకాన్ని చదవాలని సూచించారు. అది ఆచరణకు కరదీపిక అన్నారు. హిట్లర్ ఉన్న దేశంలో విప్లవం వచ్చిందనీ, ముస్సోలిని ఉన్న దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందని అన్నారు. మోడీకీ అదే పరిస్థితి దాపురిస్తుందన్నారు. 1899లో రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి గురించి లెనిన్ గ్రంథం రాశారని వివరించారు. ఆ తర్వాతే ఇతర సమస్యలనూ అధ్యయనం చేశారని చెప్పారు. భారతదేశంలోనూ పెట్టుబడిదారీ విధానంతోపాటు కులం, ఇతర సమస్యలపై పోరాటం చేసిన యోధుల గురించి అధ్యయనం చేయాలని సూచించారు. దేశంలో విప్లవం సాధించాలన్నా, సోషలిజం సాధించాలన్నా నిర్దిష్ట పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలని కోరారు. దేశంలో మతోన్మాదం విజృంభిస్తున్నదని వివరించారు. అయితే శ్రామికులకు మరణానంతర సుఖాల కోసం వేచి ఉండాలని మతం చెప్తుందన్నారు. బతికున్నపుడే సుఖాలు కావాలని కొట్లాడాలంటూ లెనిన్ చెప్పారని గుర్తు చేశారు. కానీ పెట్టుబడిదారులు మాత్రం బతికుండగానే సుఖాలు అనుభవిస్తారనీ, శ్రమదోపిడీ చేసి లాభాలు పొందుతారని చెప్పారు. అందులో కొంత డబ్బుతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా ప్రజలకు సేవ చేస్తాయని వివరించారు. ప్రజాపోరాటాలు బలహీనంగా ఉన్నపుడు మతం చెప్పే దేవుడివైపే ప్రజలు ఆకర్షితులవుతారని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల మీద పోరాడకుండా మతోన్మాదాన్ని తిప్పికొట్టలేమంటూ పార్టీ పలు సందర్భాల్లో చెప్పిందన్నారు. మతం మీద కాకుండా మతోన్మాదం మీద పోరాడాలని చెప్పారు. పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థపై పోరాటం చేయాలన్నారు. లెనిన్ శతవర్ధంతి సందర్భంగా ఆయన రచనలను అధ్యయనం చేయాలని అన్నారు.

అధ్యయనం నిరంతరంగా ఉండాలి : బి వెంకట్

అధ్యయనం నిరంతరంగా ఉండాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ చెప్పారు. మార్క్సిజం-లెనినిజం సిద్ధాంతాన్ని దేశంలోని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించాలని సూచించారు. కష్టాలు, బాధలు వచ్చినపుడు గొప్పవ్యక్తుల జీవిత చరిత్రలను చదివితే స్ఫూర్తిని పొందుతామని అన్నారు. లెనిన్, మార్క్స్, ఎంగెల్స్, మావో, స్టాలిన్, సుందరయ్య వంటి వారు వారి జీవిత భాగస్వాముల సహకారం లేకుంటే అంత గొప్ప వారు అయ్యేవారు కాదన్నారు. జెన్నీ మార్క్స్ లేకుంటే మార్క్స్ పెట్టుబడి గ్రంథం రాసేవారు కాదని చెప్పారు. కష్టకాలంలో పార్టీని ఎలా నడపాలో లెనిన్ చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. బీజేపీ పాలనలో నిర్బంధాలు పెరుగుతున్నాయనీ, ఎలా పనిచేయాలో నేర్చుకోవాలని చెప్పారు. సాహిత్యాన్ని, సిద్ధాంతాన్ని, అధ్యయనాన్ని పార్టీ శ్రేణులకు అందించాలని వివరించారు. కమ్యూనిస్టులు అంతర్జాతీయ తత్వాన్ని కోల్పోకూడదనీ, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని కోరారు. అధ్యక్షత వహించిన నవతెలంగాణ ప్రచురణాలయ సంపాదకులు కె ఆనందాచారి మాట్లాడుతూ లెనిన్ అంటే ఓ చైతన్యమని అన్నారు. ఆయన ఆలోచనలు, సైద్ధాంతిక విషయాలు ఇప్పటికీ ఆచరణీయమని చెప్పారు. మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించిన మహనీయుడు లెనిన్ అని వివరించారు.